# కడవరి వర్షము

అంత్యదినములు అనగా మనకు గుర్తొచ్చేది శ్రమ దినములు, విశ్వాసులు పరీక్షించబడుట మరియు ఇశ్రాయేలు శుద్ధి చేయబడుట, కానీ మనము గుర్తించని విషయమేమిటంటే రానున్న గొప్ప ఉజ్జీవము.

## రెండు కుమ్మరింపులు

***(యాకోబు 5:7-8)***

**సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగి యుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా**

***(8)*** **ప్రభువురాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచు కొనుడి.**

## తొలకరి వర్షము , కడవరి వర్షము

సహజముగా చెప్పుకోవాలంటే ఇశ్రాయేలులో నవంబర్ మరియు డిసెంబర్ మాసములలో తొలకరి వర్షము వచ్చును ఇది చిన్న వర్షము, ఇది నేలను తడిపి దున్నుటకు, విత్తుటకు సిద్ధపరచును.

కడవరి వర్షము మార్చి - ఏప్రిల్ మాసములో ఎక్కువ తీవ్రతతో వచ్చును, ఈ సమయములలో యొర్ధను ఒడ్డువరకు నింపబడును, కొంతమంది యొర్ధను ఏడు రెట్లు పెరుగునని చెప్పెదరు.

ఈ వర్షములు పంటను పరిపక్వతకు చేర్చి కోతకు సిద్ధ పరచును.

ఇశ్రాయేలులో వచ్చు ఈ రెండు వర్షములు ఆత్మీయ అర్ధమును కలిగి వున్నవి.

అపొస్తలుడైన పేతురు యావేలు వ్రాసిన కుమ్మరింపును గురించి అపొస్తలుల కార్యములలో తెలియపరిచెను (యావేలు *2 : 28 - 32 )* ఇది మేడ గదిలో జరిగిన పరిశుద్దాత్మ కుమ్మరింపును కొంతవరుకు నెరవేర్చినను యావేలు ప్రవచము ఆదిమ సంఘమును ధాటి సంఘ యుగాంతము వరకు వర్తిస్తుంది.

*(Acts 2:17-20).*

*Act 2:17* అంత్య దినములయందు నేను మనుష్యులందరిమీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు మీ     వనులకు దర్శనములు కలుగును మీ వృద్ధుల

*Act 2:18* ఆ దినములలో నా దాసులమీదను నా దాసురాండ్ర మీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

*Act 2:19* పైన ఆకాశమందు మహత్కార్యములను క్రింద భూమిమీద సూచకక్రియలను రక్తమును అగ్నిని పొగ ఆవిరిని కలుగజేసెదను.

*Act 2:20* ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము రాకమునుపు సూర్యుడు చీకటిగాను చంద్రుడు రక్తముగాను మారు దురు.

ప్రభువు ప్రత్యక్షమగు ఆ మహాదినము అనగా రెండవరాకడ అని అర్థము.

ఆదిమ సంఘము మేడ గదిపై చూచినది తొలకరి వర్షము మాత్రమే, సంఘ యుగాంతమందు కడవరి వర్షం రానై యున్నది, ఇది గొప్పది.

**యేసు నా కంటే గొప్ప కార్యములు చేసెదరని చెప్పెను - *John 14:12***

*(Joh 14:12)* నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

ఆదిమ సంఘము కొంతమటుకు అద్భుతములు చుసిన, ప్రభువు చేసిన వాటి కంటే గొప్ప క్రియలు చెయ్యలేదు.

ఆదిమ సంఘము పాత నిబంధనలో అద్భుతాలను కూడా చూడలేదు

1. యెహోషువ సూర్యుడిని ఒక దినం ఆపాడు
2. మోషే ఎర్ర సముద్రమును రెండు పాయలుగా చీల్చెను
3. సంసోను పట్టణము యొక్క ఇనుప ద్వారములను ఎత్తికొని ఇరువది మైళ్ళు నడిచెను.
4. ఎలీషా సైన్యమునకు అంధకారము కలుగ జేసెను.

దేవుడు చివరకు మంచి ద్రాక్షరసమును దాచివుంచెను, మనము పాత ద్రాక్ష రసమును చూచి అది బాగున్నది అనుకోకూడదు.

ఇశ్రాయేలీయులు ప్రధానముగా ప్రతి సంవత్సరము జరుపుకొను పండుగలు , ఈ పండుగలకు ఆత్మీయ అర్ధములు వున్నాయి.

- ✓ పస్కా పండుగ - రక్షణ , నూతన జన్మకు సాదృశ్యము
- ✓ పెంతేకొస్తు పండుగ - పరిశుద్ధాత్మ బాప్తీస్మంనకు సాదృశ్యము
- ✓ పర్ణశాలల పండుగ - కొంతకాలము మరియు మహిమకు సాదృశ్యము.

ఆత్మీయముగా పస్కా పండుగ సంఘ యుగమును ప్రారంభించెను, యేసు క్రీస్తు సిలువపై మరణించి తిరిగిలేచి, తెరను రెండుగా చీల్చి తన రక్తమును వెలగా పెట్టి మనలను కొనెను.

*(1Co 5:7)* మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను

పెంతేకొస్తు పండుగ అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో ప్రపంచవ్యాప్తంగా అనేక మార్గములను తెరచింది.

పర్ణశాలల పండుగ చివరి నెలలో ఆచరించు పండుగ ఇది అంత్య కాలమందు వచ్చు ఉజ్జీవములో నెరవేర వలసి యున్నది.

పర్ణశాలల పండుగ సంవత్సరములో చివరి పండుగ, ఇది కోతకాలపు మరియు ఐక్య పరచు పండుగ ఆత్మీయముగా ఇది ఉజ్జీవమునకు సాదృశ్యము.

పర్ణశాలల పండుగను మనము వాక్యంలో కొన్ని సార్లు మాత్రమే చూస్తాము, ఇది సంవత్సరమునకు చివరన జరుపుకొను పండుగ, ఈ పండుగను పంట కూర్చు పండుగ అని కూడా పిలుస్తారు.

*(Exo 34:22)* మరియు నీవు గోధుమలకోతలో ప్రథమ ఫలముల పండుగను, అనగా వారముల పండుగను సంవత్స రాంతమందు పంటకూర్చు పండుగను ఆచరింపవలెను.

పర్ణశాలల పండుగను యెహోషువ నాయకత్వములో కానను కు చేరిన తరువాత ఆచరించిరి.

*(Neh 8:17)* మరియు చెరలోనుండి తిరిగి వచ్చినవారి సమూహమును పర్ణశాలలు కట్టుకొని వాటిలో కూర్చుండిరి. నూను

కుమారుడైన యెహోషువ దినములు మొదలుకొని అది వరకు ఇశ్రాయేలీయులు ఆలాగున చేసియుండలేదు; అప్పుడు వారికి బహు సంతోషము పుట్టెను.

పర్ణశాలల పండుగను సొలొమోను మందిరం ప్రతిష్ఠించు సమయమున ఆచరించిరి.
*(2 దిన 5 )*

పర్ణశాలల పండుగను నేహెమ్య , ఎజ్రా దినములలో పునరుద్ధరణ కాలములో ఆచరించిరి.
యెరూషలేమును తిరిగి కట్టిరి, ధర్మ శాస్త్రము మరియు పండుగలు పునరుద్ధరించబడినవి.

పర్ణశాలల పండుగ నూతన నిబంధనలో ఒకేసారి మాత్రమే చూచెదము.
యేసు ఈ పండుగ మధ్యలో ప్రత్యక్షమై అద్భుతముగా, అధికారముతో బోధించెను, ఆయనను తాకుటకు తన శత్రువులు భయపడిరి, ఆయన రానున్న ప్రవక్తగా గుర్తించిరి.

*Deu 18:18  వారి సహో దరులలోనుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞా పించునది యావత్తును అతడు వారితో చెప్పును.*
*Deu 18:19  అతడు నా నామమున చెప్పు నా మాటలను వినని వానిని దాని గూర్చి విచారణ చేసెదను.*

*గొప్ప అద్భుతములు అక్కడ జరిగినవి ( యోహాను 7 ), ఇది చివరి దినములలో రానున్న ఉజ్జీవమునకు సాదృశ్యము.*

ఈ రాజ్య సువార్త

*నిజమైన ఉజ్జీవము దేవుని మహిమ తన మందిరములోనికి, సంఘములోనికి వచ్చినపుడే.*
*ఈ పండుగ ఆత్మీయంగా 2016 లో సంపూర్ణము కాలేదు. ఇంకా కొన్ని కోట్ల మందికి సువార్త చేరవలసియున్నది. యేసు ఈ సువార్త సకల జనములకు ప్రకటించబడును అని చెప్పెను, సంఘము నులివెచ్చని సువార్తను మాత్రమే వినినది కానీ రానున్న ఉజ్జీవములో ఈ సువార్తను వినవలసి వున్నది.*

*(Mat 24:14)* మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును.

ప్రకటన 14 మనము ఇద్దరు సాక్షులను చూచెదము, వారిలో ఒకరు నిత్యత్వమును గూర్చిన సువార్తను ప్రకటిస్తారు, ఇంకొకరు క్రీస్తు విరోధిని గూర్చి హెచ్చరిస్తాడు. ( ప్రకటన 14 : 6 - 10 ) , ఈ దూతలు సంఘములో వాక్యంలో రానున్న గొప్ప మార్పుకు సాదృశ్యము, గొప్ప అద్భుతములతో వధువు సంఘము సిద్దపడవలసి యున్నది.

గొప్ప సూచక క్రియలు

*(Joh 14:12)* నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

గొప్ప సూచక క్రియలు 7 సంవత్సరముల మధ్యలో అనగా ఇద్దరు సాక్షులు మోషే , ఏలీయా పరలోకమునకు కొనిపోబడిన తరువాత ప్రారంభమగును.

మనము వాక్యంలో చుస్తే ఏలీయా పరలోకమును కొనిపోబడిన తరువాతే ఎలీషా రెండింతల ఆత్మతో గొప్ప కార్యములను చూచెను, ఏలీయా ఏడు అద్భుతములు చేస్తే ఎలీషా పదునాలుగు అద్భుతములు చేసెను, ఆగనా ఏలీయా ఎత్తబడిన తరువాత గొప్ప కార్యములు ప్రారంభమైనవి.

చివరి మూడున్నర సంవత్సరములలో గొప్ప చీకటి మరియు గొప్ప వెలుగును సంఘము చూడవలసియున్నది. యేసయ్య గొప్ప కార్యములను వాగ్దానము చేసెను, చివరి మూడున్నర సంవత్సరములు చీకటిని ప్రేమించు వారికి ఆ దినములు చీకటిని వేలుసంబంధులకు వెలుగును ఇచ్చునని యెషయా ప్రవక్త తెలియజేసెను.

*Isa 60:2* చూడుము భూమిని చీకటి కమ్ముచున్నది కటికచీకటి జనములను కమ్ముచున్నది యెహోవా నీమీద ఉదయించుచున్నాడు ఆయన మహిమ నీమీద కనబడుచున్నది

*Isa 60:3* జనములు నీ వెలుగునకు వచ్చెదరు రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు.

కావలివాని సమాధానం:

*Isa 21:11* దూమానుగూర్చిన దేవోక్తి కావలివాడా, రాత్రి యెంత వేళైనది? కావలివాడా, రాత్రి యెంత వేళైనది? అని యొకడు శేయీరులోనుండి కేకలు వేసి నన్ను అడుగుచున్నాడు

*Isa 21:12* కావలివాడు ఉదయమునగును రాత్రియునగును మీరు విచారింపగోరిన యెడల విచారించుడి మరల రండి అనుచున్నాడు.

ఈ సమాధానము కొంచెం అర్థరహితంగా వున్ననూ, దాని అర్ధము చీకటి మరియు వెలుగు రెండు వచ్చునని అర్ధము.

ఆదికాండములో యేసేపు సంఘ యుగాంతమునకు సాదృశ్యము, తను ఏడు సంవత్సరముల కొత్త కాలమును, ఏడు సంవత్సరముల కరవును గూర్చి చెప్పెను.

ఆదికాండము *41 : 28 - 31*

*Gen 41:28* నేను ఫరోతో చెప్పు మాట యిదే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను.

*Gen 41:29* ఇదిగో ఐగుప్తు దేశమందంతటను బహు సమృద్ధిగా పంటపండు ఏడు సంవత్సరములు వచ్చుచున్నవి.

*Gen 41:30* మరియు కరవు గల యేడు సంవత్సరములు వాటి తరువాత వచ్చును; అప్పుడు ఐగుప్తు దేశమందు ఆ పంట సమృద్ధి యావత్తును మరువబడును, ఆ కరవు దేశ మును పాడుచేయును.

*Gen 41:31* దాని తరువాత కలుగు కరవుచేత దేశమందు ఆ పంట సమృద్ధి తెలియబడకపోవును; ఆ కరవు మిక్కిలి భారముగా నుండును.

మొదటి మూడున్నర సంవత్సరము ప్రకటన గ్రంథములోని ఇద్దరు సాక్షులు ఇక్కడ వుంటారు, సంఘ యుగాంతమందు ఉజ్జీవము ప్రారంభమైన సంఘుకాల అంతమునకు ఉజ్జీవము ఎక్కువగును.

ఇద్దరు సాక్షులు ఎత్తబడిన తరువాత కూడా సంఘము గొప్ప ఉజ్జీవముతో కొనసాగుతుంది ప్రకటన గ్రంధము.

*Rev 12:1* అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను.

సంఘయుగమందు క్రీస్తు సంఘము గొప్ప శక్తిని పొందుకొని గొప్ప కార్యములు, అద్భుత వాక్యంతో కొనసాగును.